# మూడవ భాగము:

## చివరి స్థితి

మొదటి భాగంలో మన ప్రస్తుత అమరిక (make up) గూర్చి. మరణ సమయాన మనకేమి సంభవిస్తుంది, మరణానికి పునరుత్థానానికి మధ్య స్థితి ఎలాగుంటుంది అనే విషయాలను చదివాం. ప్రభువు తిరిగి ప్రత్యక్షమైనప్పుడు సంభవించే సంగతులను గూర్చి చదివాం. ఈ చివరి భాగంలో, తీర్పు దినము తరువాత బహుమానము లేదా శిక్షయొక్క స్వభావమును దాని నిడివియు ఎంత ఉంటుంది. “నిరంతరము” అనే మాటకు అర్థమేమి? ఎంతకాలము నీతిమంతులు దీవించబడతారు, దుష్టులు శిక్షింపబడతారు? దేవుని మనస్సును తెలిసికొనడానికి గల ఒకే మార్గము దేవుడు బయలుపరచిన దానిని పరికించి చూడడమే. “ఒక మనుష్యుని సంగతులు అతని అంతరాత్మకేగాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును? ఆలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి ఎవనికిని తెలియవు. దేవునివలన మనకు దయచేయబడినవాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్ద నుండివచ్చు ఆత్మను పొందియున్నాము. మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మసంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలను గూర్చియే మేము బోధించుచున్నాము” (1 కొరింథీ. 2:9-13; RSV ). మానవుని చివరి స్థితిని గూర్చి తెలుసుకోకుంటే మనం సంపూర్ణంగా అంధకారంలో ఉంటాము.

భౌతికమైన ఈ విశ్వం అంతరించిపోయిన తరువాత ఆత్మసంబంధమైన పరిధిలోని మన ఉనికిని గూర్చి ఈ భాగంలో మనం చదువుదాం. ఇక్కడ మనకు సవాళ్లు ఎదురౌతాయి. ఆత్మ సంబంధమైన పరిధిని గూర్చి ఈషణ్మాత్ర దృష్టి లేకుండ దీన్ని ఎలా తెలిసికుంటాం? ఆత్మసంబంధమైన పరిధిని గూర్చి గాని, తెలపడానికి గాను దేవుడు పదాలని గురుతులను ఉపయోగించాడు. ఆలాటి పద జాలాన్ని మనం అపార్థం చేసికొనకుండ జాగ్రత్తపడదాం.